సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం 08 నవంబర్ 2023 పేజీలు 8

# తెలంగాణ పథకాలు కర్ణాటకలో లేవు...







### ఉన్నాయని నిరూపిస్తే అంబేద్కర్ సాక్షిగా ముక్కు నేలకు రాస్తా...

### కావాలంటే కర్ణాటక వెళ్లి చూసి రండి..!

### అమర జవాన్ ర్యాడ మహేశ్ కుటుంబానికి బాసటగా నిలిచాం...

### నా వద్దకు ఎప్పుడైనా రావొచ్చు.. ఏమైనా అడగొచ్చు...

### మన మధ్య ఆ సతా ఉంటది

నిజామాబాద్, నవంబర్07(సూర్యన్యూస్) తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో ఎందుకు లేవో విపక్ష పార్టీల కార్యకర్తలు ఆలోచించాలని రాష్ట్ర ఆర్అండ్బీ మంత్రి, బాల్కొండ బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి కోరారు. మంగళవారం ఉదయం ఆయన బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం కుకునూర్, కోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విపక్ష పార్టీల కార్యకర్తలు కర్ణాటక వెళ్లి చూసి వస్తే తెలంగాణ పథకాలు అక్కడ లేవని స్పష్టమవుతుందన్నారు. నేను చెప్పేది అబద్ధమైతే అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ముక్కు నేలకు రాస్తానన్నారు. తెలంగాణ పథకాలు అక్కడ లేవని అర్థం చేసుకుంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఆర్అండ్బీ శాఖ మంత్రిగా తను చేసిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలిచిపోయి తరతరాలకు ఉపయోగపడతాయన్నారు. ఈ పనుల ద్వారా తాను ప్రజల మనుసుల్లో నిలిచిపోతానని, ఇది తనకెంతో సంతృప్తి నిస్తుందని ఆయన అన్నారు. నీరడాయన పొలం ఎండిపోదు.. అన్న చందంగా బాల్కొండ నియోజకవర్గాన్ని నీరడాయన లాగా కాపాడుకుంటానన్నారు. తన సొంత వేల్పూర్ మండలంలోని కుకునూర్, కోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాలను కూడా ఇదే విధంగా కాపాడుకుంటున్నానన్నారు. ఈ గ్రామాలతో తమ కుటుంబానికి అవినాబావ సంబంధం ఎప్పటి నుంచో కొనసాగుతుందన్నారు. తన తండ్రి వేముల సురేందర్ రెడ్డి ఈ మూడు గ్రామల్లో ప్రతీ ఇంటి వారిని పేరు పెట్టి పిలిచేంత ఆత్మీయ సంబంధాలు ఉండేవని గుర్తు చేసుకున్నారు. ఈ మూడు గ్రామాలకు సాగునీటిని అందించే నవాబు ఎత్తిపోతల కాలువను కోట్లాది రూపాయలతో సిమెంట్ లైనింగ్‌తో బాగు చేయించానన్నారు. అంతకు ముందు ఈ కాలువ నీటి కోసం గ్రామాల మధ్య గొడవలు జరిగేవన్నారు. ఏడు గ్రామల్లో 12 చెరువులకు ఈ కాలువ ద్వారా ఇప్పుడు ఏ ఇబ్బంది లేకుండా నీళ్లు అందుతున్నాయన్నారు. పక్కనే వాగులో చెక్‌డ్యాం నిర్మాణంతో బోరుబావులకు ఇబ్బంది లేకుండా పోయిందన్నారు. కోమన్‌పల్లి చెందిన జవాన్ ర్యాడ మహేశ్ దేశం కోసం తన ప్రాణాలర్పిస్తే కొందరు గ్రామానికి వచ్చి వట్టి మాటలు చెప్పి పోయారన్నారు. ఒక అమర జవాన్ విషయంలో కూడా ఇలా వట్టి మాటలతో దులుపేసుకోవడం తనకు ఎంతో బాధ కలిగించిందన్నారు. ర్యాడ మహేశ్ కుటుంబాన్ని ఆదుకుని సాయం అందించింది సీఎం కేసీఆర్, తానేనని విషయం కోమన్‌పల్లి గ్రామస్తులకు తెలిసిందేనన్నారు. కోమన్‌పల్లిలో ఆలయాల నిర్మాణాలకే కోటి రూపాయల వ్యయం చేశామని గుర్తు చేశారు. ఈ మూడు గ్రామాల్లో డబుల్ రోడ్డు సౌకర్యం కల్పించానన్నారు. ఈ గ్రామాలకు రోడ్ల సౌకర్యంతో రైతుల భూముల విలువ పెరిగిందన్నారు. ఈ గ్రామలన్నింటిలో సీఎంఆర్‌ఫ్ సాయం వందలాది మందికి అందించానని అన్నారు. ముఖ్యమంత్రికి సీఎంఆర్‌ఎఫ్ ఉన్నట్లే కేంద్రంలో ప్రధాన మంత్రి సహాయనిధి కూడా ఉంటుందని.. ప్రధాని సహాయ నిధి నుంచి ఈ గ్రామాలలో బీజేపీ ఎంపీ అర్వింద్ ఎందరికి ఎంత డబ్బు పీఎంఆర్‌ఎఫ్ నుంచి ఇప్పించారో చెప్పాలన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే గుడ్డిగా బీజేపీ మాయమాటలకు లోనుకావద్దని యువతకు పిలుపునిచ్చారు. ఈ గ్రామాలు తన వేల్పూరులోని గ్రామాల్లాంటివేనన్నారు. మీరు ఎప్పుడైనా రావొచ్చు... ఏ పనైనా అడగవచ్చు.. మన మధ్య ఆ సతా ఉందని మంత్రి ఆ గ్రామాలతో ఆత్మీయ సంబంధాన్ని గుర్తు చేశారు. మరోసారి ఆశీర్వదించి బీఆఎస్‌ను గెలిపిస్తే ఐదేండ్లలో ఇప్పుడున్న 2వేల పింఛను 5 వేలకు, 10 వేల రైతుబంధు 16 వేలకు పెరుగుతుందన్నారు.మోడీ సిలిండర్ ధర ఎంత పెంచినా కేసీఆర్ 400 రూపాయలకే సిలిండర్ బుడ్డి అందిస్తారన్నారు. రేషన్ షాపుల ద్వారా ఇకపై సన్నబియ్యం పంపిణీ చేస్తారని, ఎటువంటి పింఛన్ రాని మహిళలకు ప్రతి నెలా రూ. 3వేలు అందిస్తారని చెప్పారు. మరోసారి ఆశీర్వదించి కేసీఆర్‌ను, తనను గెలిపించాలని మంత్రి వేముల కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో యువకులు మంత్రి వేముల ను గజమాలతో సన్మానించారు. కోమన్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహానికి, అమర జవాన్ ర్యాడ మహేశ్ విగ్రహానికి మంత్రి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా గ్రామాల మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు.ప్రచార కార్యక్రమంలో మండల మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు..

# ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

### -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్







కామారెడ్డి, నవంబర్ 07, సూర్య :రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధమవుతూ అవసరమైన ఏర్పాట్లు చేపట్టవలసినదిగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్. బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో సమావేశంలో వికాస్ రాజ్ దిశా నిర్దేశం చేశారు. ఇట్టి కాన్ఫరెన్స్ లో జిల ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని, నవంబర్ 18న రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను మూడు రోజుల వ్యవధిలో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల తనిఖీలలో నగదు, బంగారం, ఇతర ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఈ.ఎస్.ఎం.ఎస్ యాప్ లో క్షేత్రస్థాయిలో వెంటనే నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే పంపిణి ప్రారంభించాలని సూచించారు. జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించి ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీ పై సమీక్ష నిర్వహించాలని అన్నారు. గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అనంతరం నోడల్ అధికారులనుద్దేశించి కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఈ నెల 15 న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం బరిలో నిలిచే అభ్యర్థులకు గుర్తులు కేటాయించి బ్యాలట్ పేపర్ ముద్రణ చేపట్టాలని, ఈ వి ఏం లో బ్యాలట్ పేపర్ల కమీషనింగ్ చేయాలని, పోస్టల్ బ్యాలట్ పంపిణి చేయాలన్నారు. 15 మంది అభ్యర్థుల కంటే

మిగతా 2వ పేజీ లో...

### ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

ఎక్కివ మంది ఉంటె అదనంగా ఈ.వి.ఎం. ల స్దర్దుబాటు చేయాలన్నారు. ఫారం 12-డి దరఖాస్తు చేసుకున్న వృద్దులు, దివ్యంగులకు ఇంటి నుండే ఓటు వేసే విధంగా బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియామావళి ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని, సి-విజిల్ యాప్ ద్వారా ఉల్లంఘనకు సంబంధించి పౌరులు సమాచారమిచ్చేలా అవగాహన కలిగించాలన్నారు. సువిధ యాప్ ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి పొరపాట్లు ఉంటె వారితో సరిచేయించి అనుమతులివ్వాలని, తిరస్కరణ చేయరాదని హితవు చెప్పారు. 16 న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అనుమతుల స్వీకరణ, వ్యయ నిర్వహణ పై అవగాహన కలిగించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నోడల్ అధికారులు కిషన్, సురేందర్ కుమార్, సింహా రావు, శ్రీనివాస్, మల్లికార్జున్ బాబు, శ్రీధర్ రెడ్డి, సతీష్ యాదవ్, శాంతికుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు మద్దతుగా...భారాసాలో చేరిక...

పిట్లం,నవంబర్07,(సూర్య మేజర్ న్యూస్) బహుజన సమాజ్ పార్టీ పిట్లం మండల కేంద్రానికి చెందిన ఇంచార్జ్ గులాని సాయిలు,జుక్కల్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఉపేంద్ర జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో భారాసా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారాస సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో అనమరలతో కలిసి చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కవిత విజయ్,వైస్ ఎంపిపి లక్ష్మారెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ ఒంటరి శపథం రెడ్డి,నారాయణ రెడ్డి,సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి,కుమ్మరి రాములు,జగదీష్,నర్సగౌడ్,మంచి శశిధర్,నవీన్,కరీం,బాల్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,వార్డ్ సభ్యుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

### విమానాశ్రయానికి బయలుదేరిన

### మండల కాంగ్రెస్ శ్రేణులు



పిట్లం నవంబర్ 7 (సూర్య మేజర్ న్యూస్)తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మూడవ జాబితాలో జుక్కల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోట లక్ష్మి కాంతారావు పేరు ఖరారు కావడంతో మండల నుండి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ విమానాశ్రయానికి కాంగ్రెస్ అభ్యర్థి తోట లక్ష్మీకాంతరావుకు స్వాగతం పలకడానికి బయలుదేరారు.నేడు ఢిల్లీ నుండి తోట లక్ష్మీ కాంతారావు జుక్కల్ నియోజకవర్గానికి రానున్నారు. ఈ సందర్భంగా నాయకులు కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ లక్ష్మీ కాంతారావు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

## ఏది మోక్షం? ఏది లక్ష్యం?

ఒక గురువు తన శిష్యులతో అరణ్యమార్గాన వెళ్తుండగా ఒక నదిని దాటవలసి వచ్చింది. అదే సమయంలో నదిని దాట లేక ఒక యవ్వనవతి ఆ శిష్యుల సహాయాన్ని అర్థించింది. అందరూ నిరాకరించినా, ఒక శిష్యుడు మాత్రం ఆమెను ఎత్తుకుని నది దాటించి, కిందకు దించాడు. తర్వాత ఆమె దారిన ఆమె వెళ్లిపోయింది. రాత్రి ఒక అనుకూలమైన చోట విశ్రమించిన తర్వాత శిష్యులంతా ఆ గురువు దగ్గరకు వచ్చి, 'మనమంతా బ్రహ్మచర్యం పాటిస్తున్నాం కదా, ఆ శిష్యుడు స్త్రీని ఎత్తుకొని నది దాటించాడు..' అని ఫిర్యాదు చేశారు. దానికి గురువు 'ఆ శిష్యుడు ఆ స్త్రీని అక్కడే దించి వేశాడు. కానీ, మీరంతా ఇంకా ఆమెను మీ మనసులో మోస్తూనే ఉన్నారు' అన్నాడు. 'అష్టావక్ర గీత'లో జనకునితో అష్టావక్రుడు.. 'ఓ రాజా! దేహం కంటే ఆత్మ వేరని విచారించి తెలుసుకుని, నీ ఆత్మపైనే మనసును ఎల్లవేళలా లగ్నం చేసినట్లయితే నువు సుఖశాంతులను పొందుతావు.

# విశుద్ధ భక్తులుగా మార్చే భక్తిమంత్రం దామోదర దివ్య లీల!





పరమ పవిత్రమైన కార్తీకమాసానికే 'దామోదర మాసమని' కూడా పేరు. వైష్ణవ సంప్రదాయాన్ని పాటించేవారిలో కొందరు ఈ ప్రత్యేక మాసాన్ని పౌర్ణమినుండి పౌర్ణమివరకు, మరికొందరు అమావాస్యనుండి అమావాస్యవరకు జరుపుకుంటారు. ఈ మాసం పొడుగునా భక్తులు శ్రీకృష్ణుడిని దామోదరుడిగా కొలవడం విశేషం. తల్లి యశోద చేతిలో బద్ధుడై తాడుతో రోకలికి కట్టేయించుకున్న చిన్ని కృష్ణుని లీలనే 'దామోదర లీల'గా ప్రసిద్ధి చెందింది. ఆ విశేషాలే ఈవారం ఇక్కడ.

స చ తేనైవ నామ్నా తు కృష్ణో వై దామ బంధనాత్
గోష్ఠే దామోదర ఇతి గోపీభిః పరిగీయత

శ్రీకృష్ణునికిగల ఈ దామోదర నామం గొప్పతనాన్ని ఈ శ్లోకం చక్కగా వివరించింది. శ్రీకృష్ణుడు ఏ విధంగా భక్త పరాధీనుడో 'దామోదర లీల' చాటుతుంది. శ్రీకృష్ణుడు దేవాదిదేవుడైనా, దేవతామూర్తులు అందరూ వారి ఆధీనంలోనే వున్నా తన విశుద్ధభక్తురాలైన యశోదమ్మకు మాత్రం తానే బద్ధుడయ్యాడు. అదెలా అన్నదే ఇక్కడ అత్యంత ఆసక్తికరం. యశోదా కృష్ణుల మధ్యగల ఈ వాత్సల్యరసాన్ని శ్రీల ప్రభుపాదులవారు గొప్పగా వ్యాఖ్యానించారు. 'దేవదేవుడైన శ్రీకృష్ణుని లీలలతో కలిగే సంభ్రమాశ్చర్యాలకు ఇదొక ఉదాహరణ. సకల సర్వావస్థలలోనూ భగవంతుడు భగవంతుడే. తాను దేవాదిదేవుడైనా సరే, తన శుద్ధభక్తుని ముందు మాత్రం ఒక ఆటవస్తువుగా మారతాడు. విశుద్ధభక్తులైనవారు కేవలం అంతటి నిర్మలమైన ప్రేమభావనతోనే శ్రీకృష్ణునికి భక్తిపూర్వక సేవలు చేస్తారు. ఆ సమయంలో ఆ శుద్ధభక్తులు ఒక్కోసారి భగవంతుని నిజస్థితినీ మరచిపోతుంటారు. సహజ అనురాగంతో, అప్రయత్న పూర్వకంగా, ఐశ్వర్యభావ రహితంగా వారు చేసే ఆరాధనలను భగవంతుడు మరింత ప్రియంగా స్వీకరిస్తాడు.

భగవంతుడు ఎప్పుడు అతిప్రసన్నుడవుతాడు?

సాధారణంగా, ఎక్కువ మంది భక్తులు భగవంతుణ్ణి ఐశ్వర్యభావంతోనే సేవిస్తుంటారు. కానీ, భక్తుడు తన విశుద్ధమైన ప్రేమానురాగాల కారణంతో 'భగవంతుడు తనకన్నా అంత ముఖ్యుడు కాదని' తలుస్తుంటాడు. అప్పుడే ఆ దేవదేవుడు అతిప్రసన్నుడవుతుంటాడు. ఆదిధామమైన గోలోక బృందావనంలో ఇలాంటి భావనలోనే దామోదర లీలలు సాగాయి. కృష్ణుని స్నేహితులు అతనిని తమలో ఒకనిగానే భావించారు. మర్యాదపూర్వకమైన ప్రత్యేకతలు చూపాలని అనుకోలేదు. అదే విధంగా, విశుద్ధభక్తులైన శ్రీకృష్ణుని తల్లిదండ్రులుకూడా అతనిని తమ పిల్లాడిలానే భావించారు. తల్లిదండ్రుల చివాట్లనూ 'వేదమంత్రాల ప్రార్థనలకన్నా ప్రియంగా' విన్నాడు. జనసామాన్యాన్ని ఆకర్షించే నిమిత్తం దివ్యధామమైన గోలోక బృందావనంలోని తన నిత్యలీలలను ప్రదర్శించేందుకు ఆ దేవదేవుడైన శ్రీకృష్ణుడు ఈ భౌతిక జగత్తులో అవతరించినపుడు తన తల్లి యశోదకు సంపూర్ణ ఆధీనతనే ప్రదర్శించాడు. వెన్నకుండలను పగులగొట్టి అందులోని వెన్నను మిత్రులకు, తోటి ఆటగాళ్లకు, బృందావనంలోని భాగ్యవంతమైన కోతులకు పంచి పెట్టి, యశోదమ్మ కూడబెట్టిన వెన్నను పాడు చేసేవాడు.

కన్నీటి పర్యంతమైన కృష్ణుడు

యశోదమ్మ అది చూసి, ప్రేమతో తన పుత్రునిపట్ల ఒక బూటకపు శిక్షను ప్రదర్శించాలని అనుకుంది. సాధారణంగా, ఇండ్లలో జరిగే విధంగా 'ఒక తాడు తెచ్చి బంధిస్తున్నానని' కృష్ణుడిని భయపెట్టింది. యశోదమ్మ చేతిలోని తాడును చూసి భగవంతుడు భయంతో తల దించుకొని, సామాన్య బాలుని వలె ఏడవటం ప్రారంభించాడు. ఆ కన్నీటితో కంటి కాటుక చెదరిపోయింది. కన్నీరు చిన్నిబుగ్గలపై ఏకధాటిగా కారసాగింది. శ్రీకృష్ణుని దివ్యస్థితిని గురించి తెలిసిన కుంతీదేవికి ఈ సన్నివేశం అత్యంత ప్రియంగా తోచింది. వాస్తవానికి, శ్రీకృష్ణుడు భయానికే భయం కలిగించేవాడైనా తనను శిక్షించాలనుకున్న తల్లిని చూసి భయపడ్డాడు. కుంతీదేవికి ఆ దేవదేవుని దివ్యత్వం తెలుసు. యశోదమ్మ ఇవేవీ పట్టించుకోలేదు. ఆమె స్థితి కుంతీదేవికన్నా ఉన్నతమైంది. యశోదమ్మ భగవంతుడినే తన పుత్రునిగా పొంద గలిగింది. అయితే, తన పుత్రుడు భగవంతుడనే విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేసింది ఆ దేవదేవుడే. ఒకవేళ ఆమెకు శ్రీకృష్ణుని దివ్యత్వమే తెలిసి వుంటే అతనిని శిక్షించడానికి సంకోచించేది. కానీ, తాను తన ప్రియమైన తల్లిముందు బాల్యచేష్టలను ప్రదర్శించాలని శ్రీకృష్ణుడు తలచడం వల్ల ఆ విషయాన్ని యశోదమ్మ మరచిపోయేలా చేశాడు.

ఎంతటి అదృష్టవంతురాలో..

ఆ తల్లి తనయుల నడుమ వాత్సల్య భావన అక్షరాలకు అందనిది. అత్యంత సహజాతి సహజంగా అది వెల్లడైంది. ఈ సంఘటనను తలచుకున్న కుంతీదేవి మోహపరవశురాలైంది. ఆ తల్లీ తనయుల ప్రేమను కీర్తించడం కన్నా మరొకటి చేయలేకపోయింది. సర్వశక్తి సంపన్నుడైన శ్రీకృష్ణుడినే ప్రియపుత్రునిగా అదుపులో వుంచగలిగిన యశోదమ్మ ప్రేమస్థితి అద్వితీయం, అనిర్వచనీయం. చరాచర జగత్తులోని సమస్త ప్రాణులకూ ముక్తిని ప్రసాదించేవాడైన ఆ దేవదేవునితో బ్రహ్మదేవుడు గాని, పరమశివుడు గాని, చివరకు అర్ధాంగి సాక్షాత్తు లక్ష్మీదేవి గాని పొందని దుర్లభమైన కృప తల్లి యశోద పొందింది (శ్రీమద్భాగవతం: 10.9.20). శ్రీల ప్రభుపాదవంటి గొప్ప విశుద్ధభక్తుని మార్గనిర్దేశకత్వంలో 'మనమూ శ్రీకృష్ణునిపై అంతటి గొప్పభక్తిని కలిగివుందాం'.

అంతటి నిర్మల భక్తుడు మాత్రమే కృష్ణభక్తిని జాతి, కుల, మత బేధాలకు అతీతంగా సమస్త మానవాళికి ప్రసాదించగలడు.

భగవంతుడు ఒక్కడే!

ఎంతోమంది తామూ భగవంతుడవ్వాలనే కోరికతో ఆధ్యాత్మికంగా అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అలాంటి వారికి చివరకు మిగిలేది వట్టి ప్రయాస మాత్రమే. ఎందుకంటే, జీవాత్మ ఎన్నటికీ భగవంతుడు కాలేదు గనుక. భగవంతుడనేవాడు ఎన్నటికీ ఒక్కడే. జీవాత్మలమైన మనమంతా భగవంతుని అంశా స్వరూపులం. పరమాత్మ ముందు జీవాత్మ అత్యంత అల్పం. కేవలం మనలోని అహంకారమే మనం పరమాత్మతో సమానమనే భావనను కలిగిస్తుంటుంది.

# రాష్ట్రవ్యాప్తంగా 1190 నామినేషన్స్ వేస్తాం



**- గురుకులాల పిఈటీ అభ్యర్థి మంగళపల్లి భార్గవి**

కామారెడ్డి, నవంబర్ 06, సూర్య :తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 10 నామినేషన్స్ చొప్పున 1190 నామినేషన్స్ వేస్తామని గురుకులాల పిఈటీ అభ్యర్థి మంగళపల్లి భార్గవి తెలిపారు.సోమవారం నామినేషన్ వేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 2017 లో గురుకులాల పిఈటీ నోటిఫికేషన్ పడితే పరీక్షలు రాసి1:2 లో 1200 మంది సెలెక్ట్ అయ్యారన్నారు. నాడు ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరితే 2018 ఎన్నికల తర్వాత భర్తీ చేస్తామని చెప్పి ఇప్పటికి భర్తీ చేయలేదన్నారు. అందుకే నామినేషన్స్ వేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. తాము అమలు చేసిన పథకాలే తమను గెలిపిస్తాయని అనుకుంటున్నారని, తమ సత్తా ఏంటో చూపించేలా ప్రతి నియోజకవర్గంలో ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటే ఆత్మహత్య అంశాలను దారి మళ్లిస్తున్నారన్నారు. ఇటీవల ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే ఆర్థిక సహాయం చేసి ఉద్యోగం ఇచ్చినట్టుగా రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగులందరికి ఆర్థిక సహాయం అందజేసి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఏ ప్రభుత్వం వచ్చినా నెల రోజుల్లో తమ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**317 జీవోతో నిరుద్యోగులు ఆగమాగం**

**-నిరుద్యోగ తిరుపతి రెడ్డి**

నిరుద్యోగులు, రైతుల తరపున తిరుపతి రెడ్డి అనే వ్యక్తి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 317 జిఓ తో నిరుద్యోగులు ఆగమయ్యారన్నారు. ఈ జిఓ ద్వారా కామారెడ్డికి 450 మంది ఉద్యోగులు రావడంతో నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారన్నారు. ఈ జిఓ తర్వాత 25 మంది గుండెపగిలి చనిపోయారన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపిందన్నారు. కరోనాతో 27 మంది టీచర్లను తొలగించారన్నారు. నిరుద్యోగ జెఎసి తరపున 119 నియోజకవర్గాల్లో నామినేషన్లు వేస్తున్నామని తెలిపారు.

# ఎక్సైజ్ సిబ్బందిని అభినందించిన కమిషనర్



**ఎన్నికల నిబంధనలకు లోబడి పని చేస్తున్నాం**

కామారెడ్డి, నవంబర్ 06, సూర్య :కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణంలో సోమవారం ఉదయం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆరున్నర కిలోల ఆల్ఫా జోలమ్ ను పట్టుకున్నట్లు డిప్యూటీ కమిషనర్ దశరథ తెలిపారు. సోమవారం ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలానికి చెందిన అంబరి రమేష్ గౌడ్ అనే వ్యక్తి 6.30 కిలోల ఆల్ఫోజమును తీసుకొని కొత్త బస్టాండ్ లో నిర్మల్ ఏరియా కు చెందిన వ్యక్తి కోసం ఎదురుచూస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో అంబర్ రమేష్ గౌడ్ అనే వ్యక్తి రెడ్డి ల్యాబ్లో సూపర్వైజర్ గా పని చేసేవాడని దాని అనుభవంతో ఆల్ఫా జోలమ్ ను తయారుచేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా అందులో భాగంగా సోమవారం నిర్మల్ నుండి లింగేశ్ అనే వ్యక్తిని రప్పించుకొని ఆ ఏరియాకు తరలించేందుకు సిద్ధమవుతుండగా ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారన్నారు. దీని విలువ సుమారు 65 లక్షల వరకు ఉంటుందని, వీటితోపాటు రెండు బైకులను సీజ్ చేశామని, రెండు బైకుల విలువ 50 వేల వరకు ఉంటుందన్నారు. ఆల్ఫోజోమ్ పట్టుకున్న అధికారులను అభినందించారు. ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు పనిచేస్తున్నామని గ్రామాలలో ఎక్కడ కూడా బెల్ట్ షాపులు నడవకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో విశాఖపట్నం ట్రైన్ లో రవాణ అవుతున్న పట్టిక గంజాయి తదితర వస్తువులను పట్టుకున్నామని వాటి విలువ మూడు కోట్ల మూడు లక్షల వరకు ఉంటుందన్నారు. గతంలో కేసులు ఉన్న వారిని బైండోవర్ చేస్తున్నామని అలాగని ప్రతి ఒక్కరిని బైండోవర్ చేయడం లేదని వారి వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది అనుకున్న అప్పుడే బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ఓటింగ్ కు48 గంటల ముందు నుండి వైన్సును బందు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కిషన్, కామారెడ్డి ఎక్సైజ్ సిఐ విజయకుమార్, స్వప్న జగన్, నాగిరెడ్డి శివ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది




కామారెడ్డి, నవంబర్ 06, సూర్య : ముదిరాజ్ ల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ లు అన్నారు. సోమవారం శుభం ఫంక్షన్ హాల్ లో జరిగిన ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. గతంలో ఏ రాజకీయ పార్టీ కూడా ముదిరాజులకు ప్రాధాన్యత ఇవ్వలేదని, కానీ కెసిఆర్ ముదిరాజుల కోసం వారి ప్రత్యేక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, ముదిరాజులు రాజకీయంగా ఎదిగేందుకు కేసిఆర్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కామారెడ్డిలో కేసీఆర్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు గెలిచిన వెంటనే ముదిరాజుల సమస్యల పరిష్కారానికి తమ బాధ్యత తీసుకుంటామని అన్నారు, ఇప్పటివరకు తనకు మండలి చైర్మన్ గా అవకాశం ఇచ్చారని రాబోయే రోజుల్లో కార్పోరేషన్, ఎమ్మెల్సీ లను ముదిరాజులకు కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడు పున్న రాజేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని సుమారు 1500

# జాన్కంపేట్లో కాంగ్రెస్ ఇంటింటికి ప్రచారం.. విశేష స్పందన



ఎడపల్లి, నవంబర్ 06(సూర్య న్యూస్)జాన్కంపేట్ లో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రచారానికి విశేష స్పందన లభిస్తుందని కాంగ్రెస్ నాయకులు సుంచనకోట కిషన్ గౌడ్, తాళ్ల.విజయ్ గౌడ్ లు పేర్కొన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అభ్యర్థి ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ 100 మందితో జాన్కంపేట్ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వెళుతూ ఉంటే 6గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని చెబుతున్నారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జహీర్, జక్కం.లింగం, ఒ రుసు.పోతన్న, చేపూరి.కిషోర్ జింక లింగం, బిపాషా తదితరులు ఉన్నారు.

## పొల్కీ రైతుల నామినేషన్



కామారెడ్డి, నవంబర్ 06, సూర్య :కామారెడ్డి నియోజకవర్గంలో పొల్కీ రైతుల తరపున వెంకట్రావు, రామ్ అశోక్ వర్ధన్ లు నామినేషన్స్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొల్కీ రైతులను ప్రభుత్వం పట్టించుకోలేదని, పొల్కీ రంగాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసి ఉచిత విద్యుత్ అందించాలని, కోళ్లకు కావాల్సిన మక్కలను 28 శాతం సబ్సిడీతో ఇవ్వాలని ప్రధాన పార్టీలకు అతీతంగా ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సిద్దిపేట, సిరిసిల్ల నుంచి 10 చొప్పున నామినేషన్స్ కామారెడ్డి నుంచి 80, మొత్తం 100 నామినేషన్స్ వేస్తామని తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గ ఓటర్లు తమను ఆశీర్వదించాలని అన్నారు.

ఎక్సైజ్ సిబ్బందిని అభినందించిన కమిషనర్

- ఎన్నికల నిబంధనలకు లోబడి పని చేస్తున్నాం

కామారెడ్డి, నవంబర్ 06, సూర్య :

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణంలో సోమవారం ఉదయం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆరున్నర కిలోల ఆల్ఫా జోలమ్ ను పట్టుకున్నట్లు డిప్యూటీ కమిషనర్ దశరథ తెలిపారు. సోమవారం ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలానికి చెందిన అంబరి రమేష్ గౌడ్ అనే వ్యక్తి 6.30 కిలోల ఆల్ఫోజమును తీసుకొని కొత్త బస్టాండ్ లో నిర్మల్ ఏరియా కు చెందిన వ్యక్తి కోసం ఎదురుచూస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. గతంలో అంబర్ రమేష్ గౌడ్ అనే వ్యక్తి రెడ్డి ల్యాబ్లో సూపర్వైజర్ గా పని చేసేవాడని దాని అనుభవంతో ఆల్ఫా జోలమ్ ను తయారుచేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా అందులో భాగంగా సోమవారం నిర్మల్ నుండి లింగేశ్ అనే వ్యక్తిని రప్పించుకొని ఆ ఏరియాకు తరలించేందుకు సిద్ధమవుతుండగా ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారన్నారు. దీని విలువ సుమారు 65 లక్షల వరకు ఉంటుందని, వీటితోపాటు రెండు బైకులను సీజ్ చేశామని, రెండు బైకుల విలువ 50 వేల వరకు ఉంటుందన్నారు. ఆల్ఫోజోమ్ పట్టుకున్న అధికారులను అభినందించారు. ఎన్నికల

## నామినేషన్ పత్రాలు నింపడంలో అభ్యర్థులు జాగ్రత్త వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్




కామారెడ్డి, నవంబర్ 06, సూర్య :నామినేషన్ పత్రాలు తిరస్కరణకు గురికాకుండా నామినేషన్ పత్రాలు నింపడంలో అభ్యర్థులు తగు సలహాలు, సూచనలు అందించవలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. సోమవారం కామారెడ్డి తహసీల్దార్ కార్యాలయం నందు ఫెసిలిటేషన్ సెంటర్ ( హెల్ప్ డెస్క్ ) లో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ లను ఎస్పీ సింధు శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థుల నామినేషన్, అఫిడవిట్ దాఖలు, స్వీకరణలో ఎన్నికల నియమావళి మేరకు అనుసరించవలసిన విధానాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే అభ్యర్థులకు మార్గనిర్దేశం చేయడానికి వీలుంటుందని అన్నారు. అభ్యర్థులు ఫారం-2బి లో నామినేషన్ పత్రం సమర్పించాలని, నామినేషన్ పత్రంలోని ప్రతి కాలం తప్పనిసరిగా నింపారో లేదో పరిశీలించాలన్నారు. నామినేషన్ పత్రంతో పాటు 10 రూపాయల నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపర్ పై ఫారం-26 అఫిడవిట్ సమర్పించాలని, క్రిమినల్ కేసులు ఉంటే అట్టి పూర్తి వివరాలు పొందుపరచాలన్నారు. అదేవిధంగా ప్రమాణ పత్రాన్ని అందజేయాలన్నారు. నామినేషన్ రోజు నుండే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరిచి అట్టి ఖాతా నుండే ఎన్నికల ఖర్చు నిర్వహించాలని, ఖర్చు వివరాలు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేయవలసి ఉంటుందని ఇట్టి విషయాల పట్ల అభ్యర్థులకు అవగాహన కలిగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### బి ఆర్ ఎస్ పార్టీ నియమవాళికి విరుద్ధంగా వ్యవహరించినందుకు వైస్ ఎంపీపీ సస్పెండ్



సూర్య మేజర్ న్యూస్ మాచారెడ్డి మాచారెడ్డి మండల ప్రజాపరిషత్ వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహారెడ్డి మరియు మంథని దేవునిపల్లి సర్పంచ్ అరవింద్ ను బి ఆర్ ఎస్ పార్టీ నియమవాళికి విరుద్ధంగా క్రమశిక్షణ రహిత్యంగా వ్యవహరించినందుకు బి ఆర్ ఎస్ పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ఎమ్మెల్సీ రాష్ట్ర కార్యదర్శి కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి షేరి సుభాష్ రెడ్డి తెలిపారు

### కవిత కారణం తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు..



ఇందూర్, నవంబర్ 07 (సూర్య న్యూస్)ఎన్నికల ప్రచారం లో భాగంగా నిజామాబాద్ లో పర్యటిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రయాణిస్తున్న కారును తనిఖీ చేసిన ఎన్నికల కమిషన్ అధికారులు కారులో నుంచి దిగి తనిఖీలకు సహకరించిన ఎమ్మెల్సీ కవిత.కారును క్షుణ్ణంగా తనిఖీ చేసిన అధికారులుతనిఖీలకు సహకరించినందుకుగానూ పోలీసులు ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



కామారెడ్డి, నవంబర్ 07, సూర్య : కామారెడ్డి పట్టణంలో మాజీమంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రోతావన్ మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, మాచారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ నాయక్, మాజీ కౌన్సిలర్ బట్టు మోహన్ , గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కాన్సర్ అవర్నేస్ డే సందర్భంగా జిజిహెచ్ లో ఆరోగ్య శిబిరం

జామాబాద్, నవంబర్ 7 (సూర్య న్యూస్) జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి శ్రీమతి కుంచాల సునీత మాట్లాడుతూ మహిళలలో ప్రబలుతున్న క్యాన్సర్ నివారించడానికి, అరికట్టడానికి తగిన టెస్టులు చేయించుకోవాలని, నిర్ధారణ జరిగితే తొలి దశలోనే చికిత్సను అందించవచ్చునని సూచించారు. వారి కార్యాలయం పనిచేసే మహిళా ఉద్యోగుల కాన్సర్ స్క్రీనింగ్ పరిక్షలు నిర్వహించాలని, అడగానే ఈ ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేసిన %ణతీ%.ప్రతిమ రాజ్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ రాజ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ మహిళలలో ఎక్కువ శాతం క్యాన్సర్ మరణాలు ఉంటున్నాయని, వాటికి ప్రధాన కారణం అవగాహన లోపం అని, తొలి దశలోనే స్క్రీనింగ్ పరీక్షల ద్వారా గుర్తించి చికిత్స అందించడం వలన మరణాలను సంభవించకుండా ఆపగలమని, ప్రధానంగా సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ రెండు రకాలు. వీటి కొరకు పాప్ స్మీయర్, కాల్పోస్కోప్, క్రయోథెరపీ మరియు మమోగ్రాఫ్ లాంటి పరీక్షల ద్వారా క్యాన్సర్ ను గుర్తించవచ్చునని తెలియజేశారు. ఇకనైనా మహిళలు చైతన్యంతో ముందుకు



వచ్చి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు.ఈ సందర్భంగా కోర్టులో పని చేసే మహిళా ఉద్యోగులకు అన్ని రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని వారు ఒక్కొక్కరు ఒక 10 మంది మహిళలకు అవగాహన కల్పించి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా తెలియజేయమని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, పద్మావతి కోర్ట్ సిబ్బంది , ఆసుపత్రి సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ అభ్యర్థి సురేష్ గౌడ్ విజయానికి ప్రతి గౌడ బిడ్డ కృషి చేయాలి

కామారెడ్డి, నవంబర్ 07, సూర్య :గౌడ కులస్తుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉడత వార్ సురేష్ గౌడ్ గెలుపు కోసం ప్రతి గౌడ బిడ్డ కృషి చేయాలని జై గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగోల్ల మురళి గౌడ్ పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గ బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ ఒక గౌడ బిసి అభ్యర్థికి కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసే అవకాశాన్ని కల్పించలేదని వాపోయారు. విజ్ఞులైన గౌడ బిడ్డలు ఇట్టి విషయాన్ని గమనించి భారీ మెజారిటీతో సురేష్ గౌడ్ ని గెలిపించాల్సిందిగా కోరారు. కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి మండలం ప్రతి గ్రామాన గౌడ సంఘం సభ్యులు గడపగడపకు బీఎస్పీ పార్టీ అభ్యర్థి సురేష్ గౌడ్ తరపున ప్రచారాన్ని నిర్వహిస్తూ ఆయన గెలుపుకు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంఘం నాయకులు సాయిరాం గౌడ్, మొగుళ్ళ రామా గౌడ్, అంకన్న గారి



శ్రీనివాస్ గౌడ్ , దేమ రవి గౌడ్, బాబా గౌడ్, రాజేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అద్వాన స్థితిలో మురికి కాలువలు...

### బిజెపి అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్,నవంబర్07 (సూర్య న్యూస్) నిజామాబాదు నగరం లో మంగ వారం 41 వ డివిజన్ లో చంద్రశేఖర్ కాలోనే లో బిజెపి అభ్యర్థి దనపాల్ సూర్యనారాయణ జిల్లా బిజెపి అధ్యక్షులు బస్వా లక్ష్మి నరసయ్య తో కలసి ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించరు ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ డివిజన్ లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉందన్నారు %మీూ% అభివృద్ధి చేసిన అని చెప్పు కోవడం కాదు నగరం లో మురికికాలువ పరిస్థితి దారుణం ఉందని అన్నారు 9 సంవత్సరాల పాలనా లో చేసిన అభివృధి ఎం లేదన్నారు నగరం లో సుందరికరణ పేరిట వేల కోట్లు దోచుకున్నారు అన్నారు ఇప్పటివరకు ఒక్క డబల్ బెడ్ రూమ్ అందచేయలేదు అన్నారు కెసిఆర్ ప్రభుత్వం లో అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు నిజామాబాదు అర్బన్ లో పార్టీ కార్యకర్తల కి ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటాను అన్నారు అండర్ గ్రౌండ్ డ్రైనేజి తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఎన్ని ఏర్పాటు చేశారో చెప్పాలని %దీ=ూ% అభ్యర్థి కి ప్రశ్నించరు అన్నారు కేంద్రం లో మోదీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టింది అన్నారు ఉచిత రేషన్, కరోనా సమయం లో ఉచిత వాక్సిన్, ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నో పథకాలను మోదీ ప్రభుత్వం పేదల కు అవసరం అయ్యే పతలకాలను తీసుకోని వచ్చామని అన్నారు ఒక్క సారి అర్బన్ లో భారతీయ జనత పార్టీ అభ్యర్థి గా నన్ను ఆశీర్వదించండి అవినీతి, కమిషన్ లు లు లేకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ బూరుగుల ఇందిరా వినోద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు పంచారెడ్డి ప్రవలిక శ్రీధర్, కార్పొరేటర్ ఎర్రం సుదీర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, పవన్ ముందడ, ప్రతాప్ రెడ్డి బిజెపి నాయకులు డివిజన్ వాసులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాదాపూర్ గ్రామ సర్పంచ్...



ఇందూరు, నవంబర్ 7( సూర్య న్యూస్)మాదాపూర్ గ్రామ సర్పంచ్ కొట్టాల లింగారావు బి.ఆర్.ఎస్. పార్టీ నుండి వినయ్ అన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. వారితో పాటు పలువురు బి.ఆర్.ఎస్. నాయకులు కూడా పార్టీ లో చేరడం జరిగింది, ఈ సందర్భంగా వినయ్ రెడ్డి గారు మాట్లాడుతూ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నియోజకవర్గం మొత్తం పెద్ద మొత్తం లో నాయకులు స్వచ్ఛందంగా నా ఆధ్వర్యంలో చేరుతున్నారని, ఈ సారి భారీ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయం అని అన్నారు.

### హుజనుల అండతో బోధన్ బరిలో ఉంటా... అమర్నాథ్ బాబు




ఎడపల్లి, నవంబర్ 07(సూర్య న్యూస్)బహుజన సమాజ సంక్షేమం కోసం తాను బిఎస్పీ లో చేరడం జరిగిందని,వారిసంక్షేమం కోసం బోధన్ నియోజకవర్గంలో పోటీలోఉంటానని, బహుజనులంతా తన వెంట ఉంటారని భావిస్తూ బిఎస్పీ నేత ఆరెస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వం లో బిఎస్పీ లో చేరడం జరిగిందని హస్తకళల సంస్థ మాజీ చైర్మన్, బిఎస్పీనేత అమర్నాథ్ బాబు అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని బిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాంలో ఆయన మాట్లాడుతూ.. తాను ముందుగానే అనుకొన్నట్లు బోధన్ నియోజకవర్గంనుండి తాను పోటీ చేయాలని అనుకొన్నానని ముందుగా ఇండిపెండెంట్ అభ్యర్థి గా నామినేషన్ వేయాలని యోచించి ఆ తర్వాత ఒక వేదిక ఉండాలనే దృక్పథంతో తాను బిఎస్పీ లో చేరడం జరిగిందని అన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థి గా నిలబడడం వల్ల కలిగే ప్రయోజనం కంటే విశ్వసనీయత కలిగిన ఆరెస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో ఉంటూ జాతీయ నాయకత్వమున్న బిఎస్పీ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. బోధన్ నియోజకవర్గం ప్రజలు, బిఎస్పీ కార్యకర్తల ఆత్మగౌరవం, పరిరక్షణ కోసం పాటు పడతానని అన్నారు. అనంతరం పలువురు నాయకులు బిఎస్పీ పార్టీలో చేరగా వారికి అమర్నాథ్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నిజామాబాద్ రూరల్ లో టాప్ గేర్‌లో కారు.. ప్రతిపక్షాలు బేజారు...



### రోజురోజుకు బాజిరెడ్డికి పెరుగుతున్న బలగం..

### బీఆర్ఎస్ పార్టీలోకి జోరుగా పెరుగుతున్న వలసలు..

### కండువా కప్పి పార్టీకి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన బాజిరెడ్డి గోవర్దన్...

నిజాంబాద్ టౌన్,నవంబర్ 7( సూర్య న్యూస్) ఎమ్మెల్యే అభ్యర్థి నివాసంలో బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల, మరియు వివిధ కుల సంఘాల సభ్యులు కార్యకర్తలు నాయకులు మొత్తం 622 మంది స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు చేరిన వారికి. పార్టీ కండువా వేసి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్.

రూరల్ నియోజకవర్గంలో బాజిరెడ్డి గోవర్దన్‌కు వెల్లువలా మద్దతు లభిస్తోంది. మాస్ లీడర్‌గా తనకంటూ ఓ ప్రత్యేక ముద్ర వేసుకున్న గోవన్నను బలపరిచేందుకు కాంగ్రెస్, బీజేపీ నుంచి, వలసలు క్యూ కట్టాయి. మరియు కుల సంఘాల సభ్యుల నుండి మద్దతు లభిస్తుంది.. ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున బీఆరెస్ పార్టీలో చేరుతున్నారు. మేము సైతం అంటూ బాజిరెడ్డితో కదం



కలిపేందుకు సబ్బండవర్ణాలు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా రూరల్‌లోని వివిధ ప్రాంతాల నుంచి బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు బీఆరెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నాయి. దీంట్లో భాగంగా నేడు జక్రాన్ పల్లి మండలం మునిపల్లి గ్రామానికి చెందిన 100 మంది, తొర్లికొండ గ్రామానికి చెందిన 300 మంది యువకులు, కార్యకర్తలు, మహిళలు, మరియు డిచ్ పల్లి మండలం డిచ్ పల్లి గ్రామానికి చెందిన 150 మంది ముదిరాజ్ సంఘం సభ్యులు, మహిళలు, యువకులు, డిచ్పల్లి గ్రామానికి చెందిన 40 మంది గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, 30 మంది డిచ్పల్లి గ్రామ వృద్ధుల సంఘం సభ్యులు మరియు బీజేపీ, కాంగ్రెస్ , పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు బీఆరెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ వీరికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బాజిరెడ్డి గోవర్దన్ ను రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీలో గెలిపించేందుకు అన్ని వర్గాలు ఒక్కటయ్యాయని అన్నారు.

ఎన్నికల సమరంలో బీఆర్ఎస్ దూకుడు ఏకపక్షంగా సాగుతున్నది అని అన్నారు. అటు చేరికలు, ఇటు ప్రచారంలో హోరు హోరుగా టాప్‌గేర్‌లో వెళ్తున్నాము అన్నారు. ప్రచారంలో గ్రామాలకు వెళుతుంటే అడగడుగునా ఘనస్వాగతం లభిస్తున్నది. ఇప్పటికే ఒక రౌండ్ ప్రచారంలో పాల్గొనడం జరిగింది బీఆర్ఎస్ పార్టీకి అన్ని వర్గాల నుంచి మద్దతు పెరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.

# బహుజనుల అండతో బోధన్ బరిలో ఉంటా... అమర్నాథ్ బాబు





ఎడపల్లి, నవంబర్ 07(సూర్య న్యూస్)బహుజన సమాజ సంక్షేమం కోసం తాను బిఎస్పీ లో చేరడం జరిగిందని,వారిసంక్షేమం కోసం బోధన్ నియోజకవర్గంలో పోటీలోఉంటానని, బహుజనులంతా తన వెంట ఉంటారని భావిస్తూ బిఎస్పీ నేత ఆరెస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వం లో బిఎస్పీ లో చేరడం జరిగిందని హస్తకళల సంస్థ మాజీ చైర్మన్, బిఎస్పీనేత అమర్నాథ్ బాబు అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని బిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాంలో ఆయన మాట్లాడుతూ.. తాను ముందుగానే అనుకొన్నట్లు బోధన్ నియోజకవర్గంనుండి తాను పోటీ చేయాలని అనుకొన్నానని ముందుగా ఇండిపెండెంట్ అభ్యర్థి గా నామినేషన్ వేయాలని యోచించి ఆ తర్వాత ఒక వేదిక ఉండాలనే దృక్పథంతో తాను బిఎస్పీ లో చేరడం జరిగిందని అన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థి గా నిలబడడం వల్ల కలిగే ప్రయోజనం కంటే విశ్వసనీయత కలిగిన ఆరెస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో ఉంటూ జాతీయ నాయకత్వమున్న బిఎస్పీ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. బోధన్ నియోజకవర్గం ప్రజలు, బిఎస్పీ కార్యకర్తల ఆత్మగౌరవం, పరిరక్షణ కోసం పాటు పడతానని అన్నారు. అనంతరం పలువురు నాయకులు బిఎస్పీ పార్టీలో చేరగా వారికి అమర్నాథ్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నేడు ఇందూరు కు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రాక

### నేడు ఇందూరు కు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రాక

### నిజామాబాద్ టౌన్, నవంబర్ 7 (సూర్య న్యూస్)

జిల్లా బీజేపీ కార్యాలయం లో మంగళవారం బీజేపీ పార్టీ అభ్యర్థి ధన్ పాల్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు బస్వా లక్ష్మి నరసయ్య బిజెపి అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ బుధవారం నగరం లో బిజెపి అభ్యర్థి గా దన్ పాల్ సూర్యనారాయణ నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఇందూరు నగరానికి కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు గంగపురం కిషన్ రెడ్డి విచేస్తున్నారు కావున పెద్ద ఎత్తున హాజరుకాగలరని మనవి చేశారు అదే విదంగా బాల్కొండ కి జాతీయ ఓబీసీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ గారు ఆర్మూర్ కి కేంద్ర మంత్రి విచేస్తున్నారని తెలియచేశారు రాష్ట్రం లో కెసిఆర్ కి చరమ గీతం పడాలని అన్నారు ఎక్కడికి వెల్లిన బిజెపి అభ్యర్థుల కి ప్రజలు బ్రమ్మ రథం పడుతున్నారని అన్నారు ఒక్క సారి బిజెపి కి అవకాశం ఇవ్వాలని అన్నారు కేంద్రం లో మోదీ సర్కార్ తెలంగాణ లో కూడా రాబోతుంది అన్నారు ఈ కార్యక్రమం లో మహారాష్ట్ర %మీరా% రాజేష్ పదవి,అసంబ్లీ ప్రభారీ అమర్ సింగ్,జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతంకర్ లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, అసంబ్లీ కన్వీనర్ పంచారెడ్డి లింగం,ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు పంచారెడ్డి ప్రవళిక, సుక్క మధు, ఎర్రం సుదీర్, మెట్టు విజయ్, ఇప్పకాయల కిషోర్, దళిత మోర్చా అధ్యక్షులు శివ ప్రసాద్, అన్ని మోర్చాల నాయకులు పాల్గొన్నారు



## ఓట్లు వేసే భాద్యత మీది .. పనిచేసే భాద్యత మాది

### .. మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 07(సూర్య మేజర్‌న్యూస్): జరుగనున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓట్లు వేసే భాద్యత మీది పనిచేసే భాద్యత మాదని భరాస నేత, బీర్కూర్ మాజీ జడ్పీటీసీ సభ్యులు ద్రోణవల్లి సతీష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన బీర్కూర్ మండలకేంద్రంలో స్థానిక ముఖ్య నేతలతో కలిసి భరసా తరపున ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందాయా లేదా అని ఆరాతీశారు. అభివృద్దే ధ్యేంగా పనిచేస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీ కట్టబెట్టాలని సూచించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండే మన నాయకునికి మనందరం పూర్తి మద్దతు తెలుపాలన్నారు. ప్రజలకు ఉపయోగ పడే పనులు చేసేందుకు ఏనాడు వెనుకంజ వేయలేదని, ప్రజల సంక్షేమం కొరకే పనులు చేస్తున్నామన్నారు. బీర్కూర్‌లోనే కాకుండా బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రతీ పల్లె అభివృద్ది చెందిందన్నారు. చిన్న చిన్న పల్లెల్లో కూడా సీసీరోడ్లు వేయించామన్నారు. ప్రతీ ఇంటికి తాగునీరు, వ్యవసాయానికి 24 గం.ల కరెంటు, కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్, ఒంటరి మహిళ తదితర పథకాలు అందిస్తున్నామన్నారు. ఏ పథకం అయినా రాజకీయాలకు అతీతంగా చేరవేస్తున్నామన్నారు. ప్రజల మనిషిగా పేరుగాంచిన శ్రీనివాస్‌రెడ్డికి ప్రతీ ఒక్కరు ఓటు వేసి కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు. ప్రతిపక్ష నేతల కల్లబొల్లిమాటలు నమ్మకూడదని సూచించారు. ఆయన ప్రతీ ఇంటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆయన వెంట బీర్కూర్ ఎంపీపీ రఘు, నాయకులు అశోక్, అవారి గంగారాం, లాడేగాం గంగాధర్, శశికాంత్, ఆయుష్, రాజుపటేల్, దుంపలరాజు, సందీప్, ఆరీఫ్, బస్వరాజ్. కార్యకర్తలు ఉన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం

### తరపున నామినేషన్ దాఖలు



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 07(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తరపున ఆయన కుమారుడు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన 3, 4 సెట్ల నామినేషన్ పత్రాలను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

## బాన్సువాడలో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

బాన్సువాడ టౌన్, నవంబర్ 07(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీంధర్‌రెడ్డిని అదిష్టానం ఖరారు చేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా యోజకవర్గంలోని ఆయా మండలాలు, గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణా సంబరాలు జరిపారు. నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండలంలోని లింగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మైలారంతాండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సైతం స్థానికంగా సంబరాలు జరుపుకున్నారు. విషయం తెలిసిన వెంటనే బాణా సంచా కాల్చుతూ ఒకరినొకరు మిఠాయిలు పంచుకున్నారు. దీంతో నియోజకవర్గంలో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సవాయిసింగ్, పీర్య, విఠల్, శంకర్, ప్రకాష్, అల్లాసింగ్, రాములు, దేవి, గంగ్యా, రతన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హన్మంత్‌షిండేను ఢీకొట్టగలరా..

### .. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక

### .. 5 వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ది



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 07(సూర్య మేజర్‌న్యూస్): జుక్కల్ ఎమ్మెల్యేగా 3 సార్లు గెలిచి ప్రజల మనిషిగా పేరుగాంచిన హన్మంత్‌షిండేకు ఈ ఎన్నికల్లో కూడా గెలుపు అవకాశాలు కనిపిస్తున్నాయి. మారుమూల నియోజకవర్గమైన జుక్కల్ నియోజకవర్గాన్ని 5 వేల కోట్ల రూపాయలతో అభివృద్దిపరిచారు. ప్రజా సేవ చేయాలన్న తపనతో ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలిపెట్టి రాజకీయాల్లోకి వచ్చారు. జుక్కల్ మండలం డోన్‌గావ్‌లో 1966 ఆగస్టు 14న జన్మించిన ఆయన బీటెక్ చదివారు. జుక్కల్ ప్రాంతంలోనే ఉద్యోగ భాద్యతలు నిర్వహించారు. కౌలాస్‌నాలా ప్రాజెక్టు ఏఈగా విధులు నిర్వహించిన ఆయన ప్రజా సేవచేయాలన్న సదుద్దేశ్యంతో ఉద్యోగానికి రాజీనామా చేసి 2004లో రాజకీయాల్లోకి వచ్చారు. 2004లో జుక్కల్ నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గంగారాం చేతిలో 1100ల స్వల్ప ఓట్లతో ఓటమి పాలయ్యారు. పరాజయం పాల్యైనప్పటికి నిరుత్సాహ పడకుండా ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేశారు. 2009లో ఆయన తిరిగి టీడీపీ నుండి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి సావిత్రిబాయిపై 34 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో సైతం గంగారాంపై 35 వేల పైచిలుకు, 2018లో గంగారాంపైనే 36 వేల ఓట్లతో విజయం సాధించి నియోజకవర్గంపై పట్టు సాధించారు. అభివృద్దికి ఆమడ దూరంలో ఉన్న నియోజకవర్గాన్ని ఆయన ఎమ్మెల్యేగా ఉన్న ఈ 15 సం.ల‌లో ఎనలేని అభివృద్ది చేశారనడంలో అతిశయోక్తి లేదు. జుక్కల్ నియోజకవర్గంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 2014 వరకు 102 గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేవు. ప్రజలు ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్ళాలన్నా, మండలకేంద్రానికి వెళ్లాలన్నా కాలినడకన, నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాల వారు తెప్పల సహాయంతో ప్రయాణించే వారు. ప్రస్తుతం ఈ గ్రామాలన్నింటికి రోడ్డు సౌకర్యాలు ఏర్పర్చి ప్రజల ఇబ్బందులు తొలగించారు. పిట్లంలోని నాగమడుగు లిఫ్టు ఇరిగేషన్ ఈ ప్రాంత వాసుల 50 యేండ్ల కల. ఈ లిఫ్టు ఇరిగేషన్ కొరకు ఆయన 477 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు. దాదాపుగా పనులు పూర్తి కావచ్చాయి. వచ్చే సంవత్సరం నీరందే అవకాశం ఉంది. 40,768 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నియోజకవర్గంలో 18 డబుల్ లేన్ రోడ్లు ఏర్పాటు చేయించారు. శక్తీనగర్, కుర్తి, రాంపూర్, పెద్ద దేవాడ వద్ద బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టారు. ఇలా నియోజకవర్గంలో 18 బ్రిడ్జిల నిర్మాణంతో రవాణ సౌకర్యాలు మెరుగుపడ్డాయి. 300 కోట్ల రూపాయలు రోడ్ల నిర్మాణాలకు వెచ్చించారు. నిజాంసాగర్ ఆదునీకరణ, కౌలాస్‌నాలా ఆదునీకరణ పనులకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించారు. తెలంగాణ%--%మహారాష్ట్ర ఉమ్మడి లెండి ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం నిదుల మంజూరు వరకు పనులు పూర్తాయ్యాయి. బిచ్కుందలో 100 పడకల ఆసుపత్రి, పిట్లం, జుక్కల్‌లో 30 పడకల ఆసుపత్రి, బిచ్కుందలో డయాలసిస్ సెంటర్, బిచ్కుందలో పీజీ కళాశాల, మద్నూర్‌లో నూతనంగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయించారు. బిచ్కుందలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల న్యాక్ ఏ గ్రేడ్ సాధించడం, అటానమస్ కాలేజీగా గుర్తింపు పొందడానికి కృషిచేశారు. నియోజకవర్గంలో 4 రెసిడెన్షియల్ నూతన కళాశాలలు, నిజాంసాగర్‌లో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయించారు. ప్రతీ మండలకేంద్రంలో జూనియర్ కళాశాల భవనాల నిర్మాణం పూర్తిచేయించారు. దళితబంధు కింద నిజాంసాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయించి 1700ల మందికి దళితబంధు మంజూరు చేయించారు. మన ఊరు%--%మన బడి కింద 99 స్కూల్ భవనాలు నిర్మించారు. ఇలా పలు అభివృద్ది పనులకు గాను 5000ల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్దిపథంలో తీసుకువెళ్ళిన షిండే ఈ ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధిస్తారని రాజకీయ విష్లేషకులు భావిస్తున్నారు.

# ఒక ఓటుకి ఒక ఇంఛార్జిని పెట్టినా గెలిచేది బీజేపీనే

### - బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి

### కాటిపల్లి వేంకట రమణ రెడ్డి



కామారెడ్డి, నవంబర్ 07, సూర్య :కామారెడ్డి నియోజకవర్గం బీబీపెట్ మండల కేంద్రానికి చెందిన 63 మంది బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ అభ్యర్థి కాటిపల్లి వేంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో కాషాయ కండువా వేసుకొని బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ కామారెడ్డిలో ముఖ్యమంత్రి ఓటమి భయంతో వంద ఓట్లకు ఒక ఇంఛార్జి నీ పెట్టి ఓటర్లను మభ్య పెడతామని అని చూస్తున్నారని, కానీ వంద ఓట్లకు ఒక్క ఇంఛార్జి కాదు ఒక ఓటు కి ఒక ఇంఛార్జి నీ పెట్టినా కామారెడ్డి లో గెలిచేది బీజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలు తమ పథకాలుగా చెప్తున్నారని కానీ క్షేత్ర స్థాయిలో అందే ప్రతి సంక్షేమ పథకం వెనుక కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయని అన్నారు. అవినీతి అంతం - బీజేపీ పంతం అని, ఇప్పుడు కామారెడ్డి ప్రజలకు కూడా అవినీతి అంతమే కావాలనీ అంటున్నారని అన్నారు. ఒక్క సారి బీజేపీ కి ఓటు వేస్తే అభివృద్ది విషయంలో ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీలో ఛాంపియన్ గా

### నిలిచిన జిల్లా జట్టు...



ఆర్మూర్ నవంబర్ 7(సూర్య న్యూస్): ఆర్జిఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన వరంగల్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ అండర్ 14 పోటీలలో జిల్లా జట్టు విజయం సాధించింది. నిజామాబాద్, సిద్దిపేట జిల్లాల మధ్య జరిగిన పోటీలలో గెలిచి ఛాంపియన్ గా నిలిచారు.. కాగా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించిన ఎస్సార్ ప్రైమ్ స్కూల్ జట్టు విద్యార్థులను, జిల్లా జట్టు గెలుపుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు గుమ్మడి చంద్రకాంత్, బాలకృష్ణ, విజయలక్ష్మిలను పాఠశాల యాజమాన్యం వరద రెడ్డి డైరెక్టర్ సంతోష్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ, తదితరులు అభినందించారు.

## జిల్లాలో నేడు 13 నామినేషన్లు దాఖలు




నిజామాబాద్, నవంబర్ 07 : రాష్ట్ర శాసనసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మంగళవారం రోజున 13 నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఆర్మూర్ సెగ్మెంట్ నుండి ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా చెరుకు ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పి.వినయ్ కుమార్ రెడ్డి నామినేషన్లను సమర్పించారు. బోధన్ సెగ్మెంట్ నుండి సయ్యద్ అస్గర్ (స్వతంత్ర), జునైద్ అహ్మద్ ఖలీల్ (స్వతంత్ర) నామినేషన్ వేయగా, బాన్సువాడ సెగ్మెంట్ నుండి బీ.ఎస్.పీ అభ్యర్థిగా నీరడి ఈశ్వర్, బీ.ఆర్.ఎస్ అభ్యర్థిగా పరిగే శ్రీనివాస్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి రాగి అనిల్ (స్వతంత్ర), ఫజల్ కరీం (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ), రాపెల్లి శ్రీనివాస్ (స్వతంత్ర) నామినేషన్లను దాఖలు చేశారు. నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ నుండి పి.తిరుపతి రెడ్డి (స్వతంత్ర), బాజిరెడ్డి జగన్మోహన్ (స్వతంత్ర), కె.సుభాష్ (ధర్మసమాజ్ పార్టీ), ఆర్.ప్రశాంత్ (ధర్మసమాజ్ పార్టీ) అభ్యర్థులుగా నామినేషన్లు సమర్పించారు. బాల్కొండ నియోజకవర్గం నుండి ఈ రోజున ఎలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

కాగా, నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయిన నాటి నుండి ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 37 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆర్మూర్ సెగ్మెంట్ నుండి నేటి వరకు 6 నామినేషన్లు దాఖలు కాగా, బోధన్ సెగ్మెంట్ లో 6 , బాన్సువాడలో 6 , నిజామాబాద్ అర్బన్ లో 10 , నిజామాబాద్ రూరల్ లో 6 , బాల్కొండ నియోజకవర్గంలో 3 నామినేషన్లు దాఖలయ్యాయి.

## ఏనుగు రవీంధర్‌రెడ్డిని కలిసిన నసురుల్లాబాద్ కాంగ్రెస్ నాయకులు




బాన్సువాడ టౌన్, నవంబర్ 07(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీంధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏనుగు రవీంధర్‌రెడ్డికి టికెట్ కేటాయించడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని, అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ సిద్ధాంతాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కట్టుబడి పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఏనుగు పిలుపునిచ్చినట్లు విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఏనుగు రవీంధర్‌రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమలాకర్‌రెడ్డి, ప్రతాప్‌సింగ్ రాథోడ్, రామకృష్ణారావు తదితరులు ఉన్నారు.

## లక్ష్మీకాంతారావుకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

నిజాంసాగర్, నవంబర్ 07(సూర్య మేజర్‌న్యూస్): జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతారావుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఖరారు చేయడంతో జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా టికెట్ ఖరారు అనంతరం లక్ష్మీకాంతారావు ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు చేరుకోవడంతో కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని లక్ష్మీకాంతారావుకు ఘన స్వాగతం పలికారు. పలువురు పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జుక్కల్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. లక్ష్మీకాంతారావును కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జయప్రదీప్, అడ్వకేట్ రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

# లాభాన్ లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చుతాం



## హరీష్ రావు హామీ..

## కెసిఆర్ పై పోటీ ఉపసంహారణ.

గాంధారి (సూర్య ): బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని లాబానా లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చి వారి కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్రంలో గల లాబానా నాయకులతో హైదరాబాద్ లోని తన నివాసంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలో తమను రిజర్వేషన్ ఎస్టీ జాబితాలో చేర్చి రిజర్వేషన్ కల్పించకపోతే కామారెడ్డిలో కెసిఆర్ పై వెయ్యి నామినేషన్లు వేస్తామని లాబానా నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా



గాంధారి మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తానాజీ రావు లాబానా నాయకులతో చర్చలు జరిపారు. వారిని ఒప్పించి మంత్రి హరీష్ రావు తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరిష్ రావు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ హైదరాబాద్ లో లాబానా నాయకులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జీఓ నెంబర్ 245 ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలనీ, లాబానా సమాజాన్ని ఎస్టీ జాబితాలో చేర్చి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి పోడు భూమాలకు పట్టాలు ఇవ్వాలని లాబానా నాయకులు హరీష్ రావు దృష్టికి తీసుకోనివచ్చారు. సానుకూలంగా స్పందించిన హరీష్ రావు ముఖ్యమంత్రి కెసిఆర్ తో మాట్లాడి రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో మొట్టమొదటి శాసనసభ సమావేశాల్లో జీఓ 245 అమలుచేస్తామని, ఎస్టీ జబితా చేర్చే విధంగా తీర్మానం చేసి, ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని హరిష్ రావు హామీ ఇచ్చారు. రాబోయే ప్రభుత్వంలో లాబానా సోదరులకు పోడు భూమి పట్టాలు ఇస్తామని అన్నార. దింతో రాబోయే ఎన్నికల్లలో కామారెడ్డిలో కెసిఆర్ పై పోటీ చేయబోమని అల్ ఇండియా లాబానా సంఘం నాయకుడు తాన్ సింగ్ తెలిపారు. లాబానా నాయకులతో మాట్లాడి, ఒప్పించిన గాంధారి మాజీ జడ్పీటీసీ తానాజీ రావు ను హరిష్ రావు, ఎంపీ బీబీ పాటిల్ అభినందించారు.

# నిజాంసాగర్‌లో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన హన్మంత్‌షిండే




నిజాంసాగర్, నవంబర్ 07(సూర్య మేజర్‌న్యూస్): నిజాంసాగర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని అచ్చంపేట్, ఆరేడు, బ్రాహ్మణపల్లి, మంగులూరు, నర్సింగరావుపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో మండలంలోని ప్రతీ ఇల్లు లబ్ధి పొందుతుందని, సంక్షేమ పథకం అందని ఇల్లు లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిజాంసాగర్ మండలాన్ని దళితబంధు పథకంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇప్పటి వరకు 70 శాతం మండలంలోని దళిత కుటుంబాలకు దళితబంధు ద్వారా యూనిట్లు పంపిణీ చేసి వారు తలెత్తుకు జీవించేలా వారికి ఆర్థిక స్వావలంబన కల్పించేలా ఆర్థిక సహాయం అందజేశామని తెలిపారు. దీంతోపాటు ప్రభుత్వం ద్వారా ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్టు, కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్, అమ్మ ఒడి, బీసీ బంధు, మైనార్టీ బంధు, సన్నబియ్యంతో కూడిన భోజనం విద్యార్థులకు, కేసీఆర్ అల్పాహార పథకం తదితర అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరిని ఆదుకుంటున్న ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. జుక్కల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు అనేక సంక్షేమాభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామని, మరింత అభివృద్ధి జరగాలంటే ప్రజలు తమ ఓటు ద్వారా కారుగుర్తుకు ఓటు వేసి తనను గెలిపించి ఆశీర్వదించాలని హన్మంత్‌షిండే ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రజలకు అందుబాటులో లక్కీ ట్రేడ్ ఎగ్జిబిషన్ ప్రారంభం....

కంటేశ్వర్ నవంబర్ 07 ( సూర్య న్యూస్ )నిజామాబాద్ నగర ప్రజలకు లక్కీ ట్రేడ్ ఎగ్జిబిషన్ డిసెంబర్ 5వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని లక్కీ ట్రేడ్ ఎగ్జిబిషన్ మేనేజర్ సురేష్ అన్నారు.నిజామాబాద్ నగరంలోని ఉమెన్స్ కాలేజ్ గ్రౌండ్లో ఆర్గనైజర్ అల్తాఫ్ ఖాన్ ఆధ్వర్యంలో లక్కీ ట్రేడ్ ఎగ్జిబిషన్ నిజామాబాద్ ప్రజలకు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10:00 వరకు పిల్లలు,పెద్దలు సాయంత్రం పూట, ఆహ్లాదకరంగా ఆడుకోవడానికి చిన్నపిల్లలకు రైడ్స్,వాటర్ బోర్డ్,మినీ కార్,బౌన్సర్ జంపింగ్,చాలా వెరైటీలు ఉన్నాయి.పెద్దవారికి జాయింట్ వీల్,బ్రేక్ డాన్స్ కొలంబస్, డ్రాగన్,మొదలుకొని విదేశాల నుంచి ప్రముఖ దుకాణాలు అన్ని స్టాల్స్ కూడా,గేమ్స్ గాని చాలా వెరైటీస్ షాపులు కూడా, నగర ప్రజలకు



అందుబాటులో తీసుకొచ్చారు.ఈ ఒక్క అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎగ్జిబిషన్ మేనేజర్ సురేష్ కోరారు.

# లక్ష్మీకాంతారావుకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



నిజాంసాగర్, నవంబర్ 07(సూర్య మేజర్‌న్యూస్): జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోట లక్ష్మీకాంతారావుకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం టికెట్ ఖరారు చేయడంతో జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా టికెట్ ఖరారు అనంతరం లక్ష్మీకాంతారావు ఢల్లీ నుండి హైదరాబాద్‌కు చేరుకోవడంతో కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని లక్ష్మీకాంతారావుకు ఘన స్వాగతం పలికారు. పలువురు పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జుక్కల్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. లక్ష్మీకాంతారావును కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జయప్రదీప్, అడ్వకేట్ రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ లో భారీగా చేరిన యువత



రాజంపేట నవంబర్ 7 సూర్య న్యూస్ రాజంపేట మండలంలోని మదన్మోహన్ ప్రచారం ద్వారా పర్యటన చేశారు. ఎమ్మెల్యేగా గెలిచాక యువత ఉపాధి ఉద్యోగాల కోసం ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్ హామీ ఇచ్చారు. రాజంపేట మండలంలోని గుండారం కొండాపూర్ ఆర్గొండ తదితర గ్రామాలలో మంగళవారం నాడు గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం చేపట్టి ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సభలలో ఎల్లారెడ్డి అభ్యర్థి మదన్మోహన్ ప్రసంగించారు. రాజంపేటలోని అన్ని గ్రామాలలో పోడు భూముల పట్టాల సమస్యలు ఉన్నాయని ఇళ్ల స్థలాలు పక్కా గృహాల కోసం పేదలు బడుగు వర్గాలు ఎదురుచూస్తున్నారని
ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు.
రాజాంపేట మండలం అత్యంత వెనుకబడిన ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని రాజంపేట మండల అభివృద్ధికి కృషి చేస్తానని మదన్మోహన్ హామీ ఇచ్చారు.
80 చెక్ డ్యామ్ల నిర్మాణంలో కమిషన్ తీసుకున్నడని ఆరోపించారు
వేలాది పోడు భూముల
దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు.
ఇల్ల స్థలాలు ఇప్పిస్తా
పక్కా గృహాలు నిర్మిస్తానని హామీ ఇచ్చారు.
కాంట్రాక్టు పనులు ఒక్క రూపాయి కమిషన్ తీసుకొననీ మదన్మోహన్ ప్రమాణం చేశారు.
ఎమ్మెల్యేగా ఎన్నికైతే ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల జీతంలో ఒక్క రూపాయి మాత్రమే తీసుకొని మిగతా జీతం డబ్బులు నియోజకవర్గ ప్రజలకు ఖర్చు చేస్తానీ హామీ ఇచ్చారు.
ఎల్లారెడ్డి ఏం పాపం చేసిందని డెవలప్మెంట్ చేయలేదు ?
ఎల్లారెడ్డి తెలంగాణలో లేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సురేందర్ కు ఎన్నికలకు పైసలు చందాలు ఇచ్చి పాపం చేశామా అని ఎల్లారెడ్డి ప్రజలు బాధపడుతున్నారు.
రాజంపేట మండలంలో సునామీ రావాలి ఎమ్మెల్యే సురేందర్ కు డిపాజిట్ గల్లంతు చేయాలి
మహిళలు యువత కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపించాలన్నారు.
పిల్లికి బిక్షం వేణి ఎమ్మెల్యే సురేందర్ అని విమర్శించారు.
సొంత డబ్బులతో గతంలో ఇంటింటికి బిందెలు పంపిణీ చేసినట్లు తెలిపారు.
ఎమ్మెల్యే
సురేందర్ గ్రామాలకు రాడు కష్టాలు పట్టించుకోడు ఫోన్ లేపడనీ విమర్శించారు.
కరోనా ఆపద కాలంలో టీవీ చూస్తూ ఇంట్లో నిద్రపోయాడనీ ఎల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి విమర్శించారు.
కరోనా ఆపద కాలంలో అంబులెన్స్ ఏర్పాటు చేసి ఆక్సిజన్ సిలిండర్లు ఇచ్చి వందల మంది ప్రాణాలు కాపాడనీ తెలిపారు. ఎల్లారెడ్డి ప్రజలకు
కరోనా సేవలు చేస్తూ నా సహచరుడు కాలేశ్వర్ చనిపోయాడు
నేను చనిపోతానని భార్య పిల్లలు భయపడ్డారు.
కొండాపూర్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు
గురుకుల విద్యాలయం కావాలని ప్రభుత్వ ఆసుపత్రి కావాలని రోడ్డు కావాలని సమస్యలు తీర్చాలని లెటర్ ఇచ్చారు వారి విజ్ఞాపన పత్రానికి అన్ని సమస్యలు పరిష్కరిస్తా అని చెప్పారు.
అరగొండ కొండాపూర్ గుండారం పరిసర గ్రామాలు అత్యంత వెనుకబడిన గ్రామాలు గా పేర్కొన్నారు.
లింగంపల్లి కరడ్ పల్లి గ్రామాల్లో ప్రభుత్వం లాకున్న 640 ఎకరాలు
హై కోర్టు ద్వారా స్టే తీసుకొచ్చి రైతుల అసైన్మెంట్ భూములు కాపాడా నన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలు
500 కి గ్యాస్ సిలిండర్ ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షలు
బస్సు ప్రయాణం ఫ్రీ 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ
రెండు లక్షల రుణమాఫీ హామీలను అమలు చేస్తుందని హామీ ఇచ్చారు.
సొంత మండలం లింగంపేట్ లో ఎమ్మెల్యే సురేందర్ ఏమి చేయలేదు మనకేం చేస్తాడనీ విమర్శించారు. 8 నాడు నామినేషన్ దాఖలు చేస్తున్నఇంటికొకరు చొప్పున ఎల్లారెడ్డి రావాలి అని మదన్మోహన్ చెప్పారు.
నిరుద్యోగ యువతకు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసి ఉపాధి ఉద్యోగలు కల్పిస్తానని చెప్పారు.

# నాల్గవ రోజు ఎనిమిది నామినేషన్ లు దాఖలు



కామారెడ్డి, నవంబర్ 07, సూర్య :నామినేషన్ల స్వీకరణ నాల్గవ రోజైన మంగళవారం నాడు జిల్లాలోని మూడు నియోజక వర్గాలలో 8 నామినేష్లు దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. ఎల్లారెడ్డి నియోజక వర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా ఏం. పెద్ద మహేష్ అలియాస్ అడెగామ మహేష్ , జుక్కల్ నియోజక వర్గం నుండి నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుండి వాగ్మారే గంగాధర్ ఒక సెట్ చొప్పున నామానినేషన్ వేశారని ఆయన తెలిపారు. కాగా కామారెడ్డి నియోజక వర్గం నుండి స్వతంత్ర అభ్యర్థులుగా ఆకుల హరీష్, చిదుర సాగర్ రెడ్డి, రవి నాయక్ భూక్య, రాజగిరి సంతోష్ రెడ్డి, సపావత్ సుమన్, మొహమ్మద్ తాహెర్ బిన్ అహ్మద్ లు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేశారని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆర్మూర్ లో ఎమ్మెల్యే సతీమణి ఎన్నికల ప్రచారం..



ఆర్మూర్ నవంబర్ 7,(సూర్య న్యూస్): అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజిత రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆమెతోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, మహిళ కౌన్సిలర్లు తదితరులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ నెలలో జరగబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆశన్న గారి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆర్మూర్ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన వ్యక్తిని గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వాన్ని చాటాలి

## - ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి, నవంబర్ 07, సూర్య :కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామానికి చెందిన మల్లవ్వ (70) ప్రభుత్వ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తనిల్వలు రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారికి కావాల్సిన రక్తాన్ని పట్టణానికి చెందిన అల్వాల కృష్ణ ప్రసాద్ మానవత దృక్పథంతో స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవీఎఫ్ సేవా రాష్ట్ర చైర్మన్,జిల్లా రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటాలన్నారు. రక్తదాతకు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలకు 9492874006 నెంబర్ కు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెబిసి రక్తనిధి టెక్నీషియన్ సంపత్, జీవన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు.



రాజజరిగింది పౌష్టిక ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు న ం నీ త . పా ం ౕ శా ల ప్ర ధా నో పా ధ్యా యు ుడు

పాండరీనాథ్.ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు..